# (అధికస్య అధికం ఫలం)

(మహంకాళి శ్రీరామమూర్తి.)

'Every man requires besides his wife at least two mistresses'

—Demosthenes

శ్రీ

'ఆసమ్మంధం నాకు సుతలామూ నచ్చలేదు.'

'ముమ్మాకు తూర్పుగాతిరిగి గంగలోఉనుకు రెడ్డి రాకపోయినా భాగోతం ఆగదు. నీఇష్టా ఇష్టాలతో సంబంధంలేదు. అబ్బాయి వప్పుకుంటే చాలు!'

'నాఇష్టవే అబ్బాయిఇష్టం. కని పెంచినదాని కామాత్రం సాహంత్రం లేదేం ?'

'పెసరబద్దంతేనా లేదంటే ఆశ్చర్యంలేదు. అమాటకొస్తే అడదై పుట్టినదానికి అడుక్కోవడాని క్కూడా స్వతంత్రంలేదు.'

'చూద్దాం! నిక్షేపవంటి మేనరికం. వొదిలేసి తగుదునమ్మాని ఆవెధవ పాడుముండా సంబంధం కుదుర్చుకొచ్చార్ట! మొగాళ్ల తెలివి ఇలాఘుండి పోతుంది! బంగారంలాంటి బుచ్చినికాదని మరో హాబోచ్చిని చెయ్యనిస్తానా అబ్బాయికి, నాకం ఠంలో ప్రాణఉన్నన్నాళ్లూను ?

'ఎవడికోస్, ఎవడికోసమంట! మాట్లాడవేం అసలు మీఅమ్ముకు వెధవ పాడంటే నాక్కిట్టదు. అల్లాంటప్పుడు అతగాడి కూతురును నాకొడుక్కి చేస్తే నేసహించగలనా? బ్రహ్మవొచ్చి చెప్పినా సరే ఆసంబంధం నేను చేసేవాణ్ణికాన;

'చెయ్యకతప్పుతుందా మేనరికవయ్యాక? ఇం తకీ వృస్తిగట్టేది వాడుగాని మీరుగాదుగద?'

'శేషుగ్గా తప్పుతుంది. లోకమంతా మేనరిక వే చేస్తున్నారా ? మరోహా సంబంధవైతే రవ్వరష్టు ఉండదు. అయినా ఆమాయలాన్ని బుచ్చంటే అబ్బాయి కిష్టంలేదు......'

'అబ్బాయిరానీండి, ఆఇష్టంలేకపోవడం ఎలా ఉంటుందో చూస్తాను. తొమ్మిదినెల్లూ మోసిం దాన్ని నామాట తీసేస్తాడేం పాపం ?

* * * *

'ఏవిరా పరికాశం, మీనాన్నతో బుచ్చి బాగుండదన్నావా?'

'ఉహూ! నేనలా అనందే! ఆసంబంధం మన తాహతుకు సరిపడదు, ముద్దుముచ్చట్లు సరిగా తీర్చరు, మావయ్య పేచీకోరు, విశేషించి పిల్ల బావుండదు, పెంటచ్చిలా వుంటుంది, దాన్ని కట్టుకున్నావంటే కోతిపిల్లని కట్టుకున్నా ఒకటే, అంచాత పైసంబంధం ఒకటి మంచిది కుది ర్చాను, చేస్కోఅని నాన్న నన్నుముడ్డిగిల్లి చెబు తే మాటతీసెయ్యలేక సరేనన్నాను.'

'అయితే నాన్నమాటేగాని అమ్మమాట విన గోడదని ఏశాస్త్రంలోనన్నా ఉందేవిటి?'

'ఉహూ! నీమాటా తీసెయ్యను!'

'తీసెయ్యక? బాబుమాటవిని ఒహాపిల్లకి అమ్మమాటవిని ఇంకోహాపిల్లకి రెండుముళ్లేస్తా వేవిటి?'

'కాదేఅమ్మా—మరీ...అదికాదుసంగతి... ఊ...సరేలే మావయ్యకూతుర్నే చేసుకుంటా నులే.'

'ఆఆఆ! హరిదౌర్భాగ్యుడా మీఅమ్మమాట వింటావా ?'

'నాకడుపునబుట్టినవాడు నామాటవినక మధ్యని మీమాట వింటాడా ?'

'అయితే నీకడుపునబుడితే నాపక్షిపిలేనట్టే, హాసిచండాలీ! ఏమిరా ప్రకాశం, ఏదో ఒకాటి ఖణీఖణీగా చెప్పేశెయ్యి ననక్క—'

'ఏమిటో నాన్నా, మధ్యని నాప్రాణాలు తీస్తున్నారు మీరిద్దరూకొట్లాడి. ఇద్దరూనాకు సమానులే, ఎవరిమాట కాదనగలను ?'

'నామాట వింటానను, రేప్పొద్దున్న ఏదేనా మంచిచెడ్డలొస్తే చూసేవాణ్ణి నేనుగాని మీఅమ్మమగి?'

'అడకత్తెరలో పోకలా చిక్కడ్డాను మీయిద్దరిమధ్యాను. పచ్చివెలక్కాయ గొంతుకపడ్డట్టుంది నాపని. అంచేత నన్నాట్టే బాధపెట్టకండి. మీరిద్దరూ ఏకీభవించి ఏంచెయ్య మంటాదో అది నాకునచ్చితే చేస్తాను'

'హరిశైనమ్మా! చివరకిదా తేల్చావ్ ? మళ్ళీ నీఇష్టం వొచ్చేటేసిందా? బి. ఏ. ప్యాసయిన పీనుగవు కదా నీఇండిపెండెన్సు అఫ్‌థాట్, లాజిక్కు, సైకాలజీ ఇవన్నీ ఏగంగలోకలిపేవ్?'

'రైటో! అయితే నీఇష్టంప్రకారమే చెయ్యి నాన్నా!'

'ఆ! ఆ! ప్రకాశం మరితల్లిమాటో?'

... ... ... ... ...

'ఖాయమేగదూ?'

'నామాటేనా అబ్బాయి?'

'హరి మీదుంపలు తెగ నన్నెక్కడా బతకనియ్యదలుచుకో లేదురా! ఛాండీ, మీయిద్దరి మాటా వినను, మాక్లాసు మేటుంది, మిస్. కాంతం. పద్దెనిమి దేళ్ళుంటాయి. గుత్తైన అమ్మాయి, అచ్చం సీనియర్ గోహారే! అసదక, అసమంకు వారేవా, ఎబ్యూటిఫుల్ డోవ్! అల్రెడీఎగ్రీడ్-'

'ఓరి బి. ఏ గాడిదా! ఇదేం పోగాలంరా?'

'నాకడుపున చెడబుట్టావురా, చెవలమ్మా!'

'బాగానేవుంది వరస! మీరిద్దరూ కొట్లాడుతోంటే నాకుతోచింది నేను సజెస్టుచేశాను—'

'నేను చెప్పిన సంబంధానికి వప్పుకో, లేకపోతేనా ఇంట్లోంచినడు'

'బుచ్చెమ్మ సమ్మంధం చెయ్యకపోతే మీరిద్దరూకూడా అవతలకి నడవండి!'

'మిస్. కాంతం బి. ఏ అది నాకాబోయ్యేమిసెస్సు. లేకపోతే I am not Mr. Prakasam at all !'

'ఆ యింగ్లీషేదు పేవిటికుడాను, ఆడాళ్ళదగ్గిర !'

'ఒరేయి అబ్బాయి, ఇలాచాటుకురా,నీతో కాస్తమాట్లాడాలి.'

'తండ్రి కొడుకు లిద్దరూ ఒకటయ్యారుగదూ నాప్రతాపం చూద్దురుగాని లెండి !'

'అయం ముహూర్తస్సు ముహూర్తమస్తు వాయించండోయి భజంత్రీలు—'

'ఇదుగో బుచ్చికి కట్టరాఅబ్బాయి'

'ఇదుగో కడ్తున్నా అమ్మా'

'టెటెటెటీ! శైనమ్మ కానా! ......సరే, ఏదో అఘోరించావు, ఈఅమ్మాయికి కూడా కాస్త కట్టేశెయ్యి-'

'ఇదుగో కడ్తున్నానాన్నా'—

'Well, Kantam, now is your turn'

'ఆ! ఆ! అదెవత్తెరా అంటుంది! దానికే కట్టేశావా ?'

హరి ఛండాలుడా!'

'ఆలేదు ఊలేదు, ఎవరివంతం వాళ్ళు చెల్లించు



కొన్నారంటే—ఊ, అయిపోయిందా ఇంకా ఎవరేనా మిగిలేరా ?'

'ఊ! సుబ్బావధాన్లూ, అధికస్య అధికంఫలం, అయిందేదో అయింది, ఇదో కొత్తపద్ధతి, ఆశీర్వదించండింక !'

'భజంత్రీలు వాయించండోయి'

'ఓం యోవైతాం బ్రహ్మణోభవతు వేదామృతానాం ........

'ట్టె ట్టె ట్టే ఆగు అప్పంభొట్లూ, అలాకాదు, కొత్తకొత్త పద్ధతులకి కొత్తకొత్త దీవనల్ ఉండాలి. ఇలా కానీండి, దివ్యానైక నూతనప్రియకాంతాసాంగత్య ఫలసిద్ధిరస్తు!

'తథాస్తు'

'ఇక లేవండి'

'కాంతం, Come on, మనంపోదాం, బుచ్చిగిచ్చి మీరంతా రోడ్డుచ్చుకోండి, మీటర్ను వచ్చినప్పుడు పిలుస్తా.'

---

☞ రంగా అండ్ కో, లో అన్నివిధములైన అచ్చుపనులు రూలింగుపనులు, బైండింగుపనులు, రబ్బరుస్టాంపులు చేయబడును. రేట్లు సరసముగా నుండును.